# జనరల్ సైన్స్

1. కిందివాటిలో దేని నివారణకు సాధారణ లవణానికి (సోడియం క్లోరైడ్) అయోడిన్‌ను కలుపుతారు?
ఎ) డయాబిటస్ మిల్లిటస్ బి) ట్యూబర్క్యులోసిస్ సి) గాయిటర్ డి) రక్తహీనత

2. కిందివాటిలో ఏ పదార్థం జంతువుల్లో కాకుండా మొక్కల్లో మాత్రమే సంశ్లేషణ చెందుతుంది?
ఎ) సెల్యులోజ్ బి) లిపిడ్లు సి) జన్యుపదార్థం డి) ఎమైనో ఆమ్లాలు

3. రేచీకటి (Night blindness) అనేది ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతుంది?
ఎ) విటమిన్ 'D' బి) విటమిన్ 'C' సి) విటమిన్ 'E' డి) విటమిన్ 'A'

4. పాములో ఉండే విషాన్ని రసాయనికంగా ఏ రకమైన పదార్థంగా పేర్కొనవచ్చు?
ఎ) స్టెరాయిడ్ బి) ప్రోటీన్ సి) ఆల్కలాయిడ్ డి) గ్లైకోలిపిడ్

5. శరీరంలో ఫ్లోరిన్ అధికంగా ఉండటం వల్ల మానవులకు కిందివాటిలో ఏ వ్యాధి కలిగే ముప్పు ఉంటుంది?
ఎ) గాయిటర్ బి) ఫ్లోరోసిస్ సి) దంత సమస్యలు డి) ఫ్లోరో న్యూమోనియా

6. ఐలెట్స్ ఆఫ్ లాంగర్‌హాన్స్ కింది దేనిలో ఉంటాయి?
ఎ) జీర్ణగ్రంథులు బి) క్లోమం సి) లాలాజలగ్రంథులు డి) చిన్నపేగు

7. గౌట్ (Gout) అనే జీవక్రియా సంబంధ వ్యాధి కిందివాటిలో ఏది స్థాయికి మించి ఉండటం వల్ల కలుగుతుంది?
ఎ) రక్తంలోని యూరిక్ ఆమ్లం బి) రక్తంలోని యూరియా
సి) రక్తంలోని చక్కెర డి) రక్తంలోని కొలెస్ట్రాల్

8. బ్యాక్టీరియోఫేజ్ అనేది ఒక ....
ఎ) బ్యాక్టీరియా బి) ప్రోటోజోవా సి) నీలిఆకుపచ్చ శైవలం డి) వైరస్

9. కిందివాటిలో ఏ వ్యాధి ఫంగస్ (శిలీంధ్రం) వల్ల మనుషుల్లో కలుగుతుంది?
ఎ) కుష్టు బి) ల్యూకోడెర్మా సి) తామర డి) గజ్జి

10. తాగేనీటి జీవ గుణాత్మకత (Biological quality) ను తెలిపే పరీక్ష ఏది?
ఎ) ఆమ్లత్వ పరీక్ష బి) కోలీఫామ్ పరీక్ష సి) వైడల్ పరీక్ష డి) అయోడిన్ పరీక్ష

11. హెపటైటిస్ (పచ్చ కామెర్లు) వ్యాధిగ్రస్తుల్లో కింది ఏ అవయవం ప్రధానంగా దెబ్బతింటుంది?
ఎ) మెదడు బి) మూత్రపిండాలు సి) కాలేయం డి) ప్లీహం

12. అనియంత్రిత కండరాలు కింది ఏ అవయవంలో ఉంటాయి?
ఎ) చేతులు బి) హృదయం సి) కాలేయం డి) జీర్ణాశయం

13. కిందివాటిలో శీతల రక్తజీవులుగా పేర్కొనదగిన జీవులు ఏవి?
ఎ) చేపలు బి) పాములు సి) ఉభయచరజీవులు డి) పైవన్నీ

14. సాధారణంగా 'ఫలం' అనేది అభివృద్ధి చెందిన ... భాగం?
ఎ) అంకురచ్ఛదం బి) కీలాగ్రం సి) అండం డి) పుష్పవృంతం

15. డయాటమ్‌లు కిందివాటిలో దేనికి సూచికలుగా పనిచేస్తాయి?
ఎ) పారిశ్రామిక కాలుష్యం బి) మృత్తికా క్రమక్షయం
సి) మురుగు నీటికాలుష్యం డి) మృత్తికా కాలుష్యం

16. కిందివాటిలో మొక్కలు అధికంగా శోషించుకునే కాంతివర్ణాలేవి?
ఎ) ఊదా, పసుపు బి) ఆకుపచ్చ, తెలుపు సి) నారింజ, బూడిద డి) నీలం, ఎరుపు

17. జీవశాస్త్ర పితామహుడిగా పేరు పొందింది ఎవరు?
ఎ) లిన్నేయస్ బి) లీవెన్‌హుక్ సి) అరిస్టాటిల్ డి) ప్లేటో

18. కిందివాటిలో అతిచిన్న మొక్కగా గుర్తింపు పొందింది ఏది?
ఎ) ఉల్ఫా బి) సఫైరా సి) లెమ్నా డి) రఫియా

19. జ్వర తీవ్రత అధికంగా ఉన్నప్పుడు శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి వాడే పదార్థానికి శాస్త్రీయ పరిభాషలో ఉన్న పేరేంటి?
ఎ) ట్రాంక్విలైజర్ బి) యాంటీపైరెటిక్స్ సి) అనాల్జిసిక్స్ డి) యాంటీబయాటిక్స్

20. హెర్బిసైడ్స్ అనే రసాయన పదార్థాలు కిందివాటిలో వేటిని నియంత్రించడానికి సహకరిస్తాయి?
ఎ) ఫంగస్ బి) కీటకాలు సి) నెమటోడ్స్ డి) కలుపు మొక్కలు

21. మానవ మెదడులో అత్యధిక భాగం ఆక్రమించేది ఏది?
ఎ) సెరిబెల్లం బి) సెరిబ్రం సి) మధ్యమెదడు డి) మెడుల్లా అబ్లాంగేటా

22. ఆరోగ్యవంతుడి శరీరంలో గమనించదగిన రక్తపీడనం విలువ ఎంత?
ఎ) 85 mm/ 65 mm బి) 80 mm/ 120 mm
సి) 120 mm/ 80 mm డి) 75 mm/ 90 mm

23. నల్లమందు మొక్కలోని ఏ భాగం నుంచి నల్లమందు పదార్థాన్ని సంగ్రహిస్తారు?
ఎ) వేరు బి) కొమ్మ సి) పత్రం డి) పుష్పం

24. యాంటీబయాటిక్‌గా ఉపయోగించే పెన్సిలిన్ దేన్నుంచి ఉత్పత్తి అవుతుంది?
ఎ) శైవలం బి) శిలీంధ్రం సి) బ్యాక్టీరియా డి) ప్రోటోజోవా

25. కిందివాటిలో మానవశరీరంలో అధికంగా ఉండే పదార్థం ఏది?
ఎ) నీరు బి) మాంసకృత్తులు సి) కొవ్వుపదార్థం డి) రక్తం

26. కిందివాటిలో మానవ శరీరంలో అతి పొడవైన కణంగా పేర్కొనదగింది ఏది?
ఎ) న్యూరాన్ బి) ఆస్టియోసైట్ సి) గుండె కండరాల్లో కణం డి) మృదులాస్థి

27. విటమిన్ B12 లోని లోహ అయాన్ ఏది?
ఎ) జింక్ బి) కోబాల్ట్ సి) మెగ్నీషియం డి) ఇనుము

28. మొక్కల్లో బాష్పోత్సేకానికి సహకరించే సూక్ష్మ రంధ్రాలను ఏమంటారు?
ఎ) స్టోమా రంధ్రం బి) పత్రరంధ్రాలు
సి) దారుగర్త క్షేత్రాలు డి) మూలకేశాలు

29. ఎయిడ్స్‌ను కలిగించే హెచ్ఐవీ క్రిమి కిందివాటిలో దేనిపై ప్రధానంగా దాడి చేస్తుంది?
ఎ) మానవ శరీరంలో రక్తకణాలు బి) మానవ శరీరంలో రక్షణ వ్యవస్థ
సి) మానవ శరీర పెరుగుదల డి) మానవ మెదడు కణాలు (న్యూరాన్లు)

30. చీమలను సామాజిక కీటకాలు అనడానికి ప్రధాన కారణం ఏమిటి?
ఎ) అవి గుంపులుగా జీవిస్తాయి బి) అవి భూ ఉపరితలంపై జీవిస్తాయి
సి) అవి సూక్ష్మంగా ఉంటాయి డి) అవి సహజీవనం చేస్తాయి

31. కిందివాటిలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వు పదార్థాలు మూడూ ఎందులో సమృద్ధిగా ఉంటాయి?
ఎ) క్యాబేజీ ఆకులు బి) బియ్యం
సి) వేరుశనగ విత్తనాలు డి) సోయాబీన్ విత్తనాలు

**32.** కిందివాటిలో ఆభరణాల తయారీలో ఉపయోగించే సముద్ర జంతువులు ఏవి?
ఎ) సముద్ర చేపలు　బి) శైవలాలు　సి) ప్రవాళాలు　డి) సముద్ర నక్షత్రాలు

**33.** వైరస్‌లలో జన్యుపదార్థంగా ఉండేది ఏది?
ఎ) DNA లేదా RNA　బి) DNA, RNA　సి) DNA మాత్రమే　డి) RNA మాత్రమే

**34.** కిందివాటిలో ఏకకణ జీవి ఏది?
ఎ) అమీబా　బి) పేరమీషియం　సి) క్లోరెల్లా　డి) పైవన్నీ

**35.** జాతీయ పోషకాహార సంస్థ (NIN) ఎక్కడ ఉంది?
ఎ) న్యూఢిల్లీ　బి) బెంగుళూరు　సి) హైదరాబాద్　డి) ముంబయి

**36.** కిందివాటిలో కీటకాహార మొక్క ఏది?
ఎ) నెపంథిస్　బి) రఫ్లీషియా　సి) మార్సీనియా　డి) ఈక్విజిటమ్

**37.** క్వినైన్ అనే పదార్థం ఏ మొక్క నుంచి లభిస్తుంది?
ఎ) సింకోనా　బి) కోకో　సి) మల్బరీ　డి) యూకలిప్టస్

**38.** కిందివాటిలో ఆహారపదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే రసాయన పదార్థం ఏది?
ఎ) సోడియం కార్బొనేట్　బి) టార్టారికామ్లం
సి) ఎసిటిక్ ఆమ్లం　డి) బెంజోయిక్ ఆమ్లం

**39.** కింది ఏ జీవిలో చర్మం శ్వాసక్రియకు ఉపయోగపడుతుంది?
ఎ) బొద్దింక　బి) కప్ప　సి) సొరచేప　డి) తిమింగలం

**40.** నిద్ర సమయంలో మానవుని రక్తపోటు....
ఎ) పెరుగుతుంది　బి) తగ్గుతుంది
సి) ఒకే రకంగా ఉంటుంది　డి) మారుతూ ఉంటుంది

**41.** మొట్టమొదటగా సజీవ కణాలను గమనించింది ఎవరు?
ఎ) రాబర్ట్ హుక్　బి) రాబర్ట్ బ్రౌన్
సి) అరిస్టాటిల్　డి) ఆంటన్ వాన్ లీవెన్‌హుక్

**42.** కణ సిద్ధాంత ప్రవక్తల్లో వృక్షశాస్త్రవేత్త ఎవరు?
ఎ) ష్వాన్　బి) హుక్　సి) ష్లీడన్　డి) బ్రౌన్

**43.** కిందివాటిలో కేంద్రకపూర్వ జీవుల్లో లోపించింది ఏది?
ఎ) జన్యుపదార్థం　బి) కేంద్రకత్వచం　సి) జీవపదార్థం　డి) రైబోజోమ్‌లు

**44.** 'కణానికి మెదడు లాంటిది' (Cell Brain) అని పేర్కొనే ప్రధాన కణాంగం ఏది?
ఎ) కేంద్రకం　బి) కేంద్రకాంశం　సి) క్రొమాటిన్ వల　డి) మైటోకాండ్రియా

**45.** కిరణజన్య సంయోగ క్రియ జరిగే ప్రధాన కణాంగం ఏది?
ఎ) క్లోరోప్లాస్ట్　బి) మైటోకాండ్రియా　సి) లైసోజోమ్‌లు　డి) రిక్తిక

**46.** టోనోప్లాస్ట్ అనేది ఏ కణాంగ బాహ్య పొర?
ఎ) రైబోజోమ్‌లు　బి) రిక్తిక　సి) మైటోకాండ్రియా　డి) కేంద్రకం

**47.** జీవపదార్థ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) వాన్‌మోల్　బి) కెమొరేరియస్　సి) హెర్ట్‌విగ్　డి) కార్ల్‌బెండా

**48.** కిందివాటిలో దేన్ని పాక్షిక స్వయం ప్రతిపత్తి కలిగిన కణాంగంగా పేర్కొనవచ్చు?

ఎ) రైబోజోమ్‌లు   బి) పెరాక్సీజోమ్‌లు   సి) లైసోజోమ్‌లు   డి) మైటోకాండ్రియా

**49.** జంతుకణాల్లో కణవిభజనకు సహాయపడే కణాంగం ఏది?

ఎ) రైబోజోమ్‌లు   బి) పెరాక్సీజోమ్‌లు   సి) కణ అస్థిపంజరం   డి) సెంట్రోజోమ్‌లు

**50.** కిందివాటిలో కేంద్రకపూర్వ జీవి కానిది ఏది?

ఎ) బాసిల్లస్   బి) నాస్టాక్   సి) క్లామిడోమోనాస్   డి) మైకోప్లాస్మా

**51.** నిరాహారదీక్ష చేస్తున్న వ్యక్తిలో మూడో రోజు నుంచి అతని జీవనక్రియలకు అవసరమైన శక్తిని విడుదల చేసే కణజాలం ఏది?

ఎ) ఎడిపోస్ కణజాలం   బి) కండర కణజాలం

సి) మృదులాస్థి   డి) ఏదీకాదు

**52.** పురుషుల్లో మీసాలు, గడ్డం, స్వరంలో మార్పు లాంటి ద్వితీయ లైంగిక లక్షణాలకు కారణమైన హార్మోన్ ఏది?

ఎ) ఈస్ట్రోజన్   బి) ప్రొజెస్టిరాన్   సి) టెస్టోస్టిరాన్   డి) వాసోప్రెస్సిన్

**53.** ఎయిడ్స్ సోకిన వారిలో ఏ కణాలు క్షీణిస్తాయి?

ఎ) న్యూట్రోఫిల్స్   బి) బేసోఫిల్స్   సి) మోనోసైట్స్   డి) లింఫోసైట్స్

**54.** రైతుకు సకశేరుక, అకశేరుక మిత్రులుగా పేర్కొనే జీవులు వరుసగా...

ఎ) జెర్రిగొడ్డు (క్రైట్) - వానపాము   బి) ఆవు - వానపాము

సి) వానపాము - జెర్రిగొడ్డు   డి) ఆవు - నాగుపాము

**55.** కిందివాటిలో ఎడిస్ ఈజిప్టై దోమ కాటు వల్ల వ్యాప్తి చెందే వ్యాధి?

ఎ) చికెన్ గున్యా   బి) డెంగ్యూ   సి) జికా వ్యాధి   డి) పైవన్నీ

**56.** ప్రస్తుతం ఓజోన్ పొర వినాశనానికి దారితీస్తున్న ప్రధాన కాలుష్య కారకం?

ఎ) క్లోరోఫ్లోరో కార్బన్స్   బి) $CO_2$   సి) సల్ఫర్ డై ఆక్సైడ్   డి) అమ్మోనియం

**57.** ఆల్కహాల్ తీసుకున్న వ్యక్తి సరిగా మాట్లాడలేక, నిలబడలేక తడబడటానికి కారణమయ్యే మెదడు సంబంధ భాగమేది?

ఎ) ద్వారగోర్థం   బి) మధ్య మెదడు   సి) అనుమస్తిష్కం   డి) హైపోథాలమస్

**జవాబులు**

1-సి; 2-ఎ; 3-డి; 4-బి; 5-బి; 6-బి; 7-ఎ; 8-డి; 9-సి; 10-బి; 11-సి; 12-బి; 13-డి; 14-సి; 15-ఎ; 16-డి; 17-సి; 18-సి; 19-బి; 20-డి; 21-బి; 22-సి; 23-డి; 24-బి; 25-ఎ; 26-ఎ; 27-బి; 28-బి; 29-బి; 30-ఎ; 31-డి; 32-సి; 33-ఎ; 34-డి; 35-సి; 36-ఎ; 37-ఎ; 38-డి; 39-బి; 40-బి; 41-డి; 42-సి; 43-బి; 44-ఎ; 45-ఎ; 46-బి; 47-సి; 48-డి; 49-డి; 50-సి; 51-ఎ; 52-సి; 53-డి; 54-ఎ; 55-డి; 56-ఎ; 57-సి.

-కొర్లాం సాయివెంకటేష్